# పుట్టిన రోజు

ద్విభాష్యం వెంకటరమణయ్య



చావగా మిగిలిన వాడొక్కడే అవడంచేత చాలాగారాబంగా పెరిగేడు ప్రసాదు. ఆ దిహ్నామే ఇర్వైమొదేళ్లొచ్చినా పుట్టినరోజు తప్పకుండా సుబ్బమ్మగారు చెయ్యడం. పూర్వకాలపు అత్తగారవడంచేత అట్టి భోగము కోడలికి చేసేది కాదు. కాంతం కాపురానికి వచ్చి నాలుగేండ్లయినా ఒక్క కాయేనా కాసందికాదు సుబ్బమ్మగారుండగాను.

సర్వానికి కాంతం, ప్రసాదు అధికారులయ్యారు. లగ్న బలిమేమిటోగాని వాళ్ళ శరీరాలు వేరు. ప్రాణ ముక్కటి. అంత అన్యోన్యంగా నున్న వాళ్ళప్రేమప్రవాహానికి అడ్డుచేయ తలపెట్టువారు దుష్టులు. ప్రసాదుయొక్క చర్య నటన లన్నీ కృత్రిమ మనిన్నీ నిజమైన ప్రేమను మరొకచోట చూపుతున్నాడనిన్నీ కాంతంతో చెప్పేవారు. కల్మషరహితమైన తన మనస్సులో కళంకాని కెక్కడా చోటిచ్చేదికాదు కాంతం. చెప్పుడు మాటలు చెడ్డవి అనే నమ్మకంతో వాటిని విశ్వసించేది కాదు.

ప్రసాదు చాలా పెద్దమనిషి అని పేరెక్కిన వాడు. నలుగురులోను పెద్దమనిషి అనిపించుకున్న వాడు నలుగురు ముండలైనా ఉంచితీరాలని అందులో అధమం ఒకత్తైనా యింట్లో ఉంచాలి అనే అభిలాష చాల కాలంనుంచి బాధిస్తూంది ప్రసాదుని. అంతేగాని భార్యమీద ఇష్టములేక కాదు. కాని తల్లి జీవించడం తనకోరిక కడ్డు వచ్చింది. ఇప్పుడు దొరికింది తరుణం ప్రసాదుకి. ఒక్కమాటే తీసుకురావడం అంతగా నచ్చలేదు. సమయం కొరకు ఆలోచించాడు. కొద్ది రోజుల్లో తన పుట్టినరోజు వస్తోందనిన్నీ, అనాడు తాను ఏ పనిచేసినా కాదనకూడదనిన్నీ ఆవేళటి చర్య లెప్పుడు ఎత్తకూడదనీ తనకూ కాంతానికి జరిగిన ప్రమాణవాక్యాలు స్ఫురించాయి. ఓరిమి పట్టి అప్పటివఱకు ఉండి అనుకున్నంత చేశాడు.

నోరెత్తి లేకపోయింది కాంతం. తీసుకొచ్చాడన్న పేరు తెచ్చుకుందామని మాత్రమే అభిలాషపడంచేత ప్రసాదు, తాను తీసికొనివచ్చిన మోహనాంగిని మరునాడే దిగబెట్టినాడు.

తాను విన్నదీ నాడు కన్నదీ సరిపోయింది. భర్తయొక్క కృత్రిమ ప్రేమను కనిపెట్ట లేకపోయింది. బుద్ధిమంతురాలవడంచేత భావిఫలితాన్ని చర్చించుకుంది. ఇలాటి వాళ్ళ కథలెన్ని చదవలేదు. వేరే చర్చించడం ఎందుకు? కాని ఏం జేస్తుంది? చదువుకున్న దవడంచేత వెంటనే తండ్రికి ఉత్తరం వ్రాసి తన పుట్టిన తేదీ తెప్పించుకుంది. అది త్వరలోనే అయినందుకు లోపల సంతసించింది.

భర్తను ఒప్పించి తన పుట్టినరోజు కూడా వైభవంగా జరిపింది. పేరంటాళ్ళంతా వాయనాలకు వస్తారని ప్రసాదు టౌనుహాలుకు వెళ్లాడు. తిరిగి ప్రసాదు ఆరు గంటలకు వచ్చేసరికి వీధి గుమ్మమువద్ద నొక ఫోటో గ్రాఫరు అప్పుడే తీసిన ఫోటోను జాగ్రత చేసికొనుచున్నాడు. ఇరువురు వ్యక్తులు పడక గదిలోనికి బోయిరి. ప్రసాదు చురుకుగ గది చెంతకు వెళ్లి చూశాడు.

'వచ్చే వేళయిందేమో! కానిండు ఈ పూరి కావు రెంతో ఆ పూరి కీపూరు అంతే' అన్న మాటలు వినబడ్డాయి. ఇది స్త్రీ హృదయం కాదు ఓర్చుకోడానికి. పురుష హృదయం. నాడు కాంతం పుట్టినరోజనే మరచిపోయాడు. గబాలున తలుపును తన్నాడు. సిగ్గుతో తలవంచుకుని నిలుచున్నారు లోపల నున్నవారు. ప్రసాదు కాళ్లు, చేతులు వణుకుతున్నాయి. అధిక కోపంచేత మాటకూడా రావడంలేదు. అనలేక 'కాంతం!' అని మాత్రమన్నాడు. 'బావా! మా అక్కనేగాని నన్ను పిలువగూడదా?' అంది తన పురుష వేషమును తీసివేస్తూ కాంతం చెల్లెలు సుశీల. ప్రసాదు శరీరం నీరు విడిచిపోయింది. 'ఈ రోజు మొదలు నేనెప్పుడూ పరస్త్రీని తాకను. నీతోడు. కాంతం, ఇదే నేడు నీకు నేనిచ్చే బహుమతి. ఇందుకు నీ చెల్లెలు సుశీలే సాక్షి' అన్నాడు ప్రసాదు. 'నేనుగూడా సాక్షి నండీ! అన్నగారూ!' అంటూ ఫోటోగ్రాఫరు వెనకాలే వచ్చి ప్రసాదు వీపుమీద తట్టాడు.

డబ్బు కావలెనా?

తిరిగి యివ్వనుండా డబ్బును పొందుట కొక మార్గము కలదు. ఇది మీకు యిష్టము లేదా?

1 రూపాయనిచ్చి రూ. 3000 లను పొందుడు.

అప్పు కాదు! కష్టపడి తిరిగి యిచ్చెడి దఫాల వారీ పైకము కాదు. పెట్టుబడి కాదు!!

మీకు తృప్తియా?

వివరములకు, చేతి పరిశ్రమల యభివృద్ధి నిధి, వేలూరు, అని వ్రాయుడు.

# సన్ స్టూడియో

ఖర్చు తగ్గించాలి

సన్ వారు

పనితనం బాగా వుండాలి

మూడు రంగుల బ్లాకులు

హాఫ్ టోన్ బ్లాకులు

లైను బ్లాకులు - -

పోస్టర్ల బ్లాకులు -

తయారుచేయడంలో మంచి పేరెక్కినవారు.

**82, సెయింట్ జేవియర్ వీధి,**

జి. టి., మద్రాసు.



Edited & Published by P. Gopalaswamy Naidu, 234, Govindappa Naick St., G. T., Madras.
Printed at The Artisan Press, 17, General Patters Road, Mount Road, Madras.